11న 'శ్యామ' పుస్తకావిష్కరణ సభ

విశాలాంధ్ర-గుంటూరు : జయ చాముండేశ్వరి పబ్లికేషన్స్ సౌజన్యంతో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ ఆంగ్ల కవితా సంపుటి 'శ్యామ' తెలుగు అనువాద పుస్తకాన్ని ఈ నెల 11న సాయంత్రం 4 గంటలకు స్థానిక బృందావన్ గార్డెన్స్ అన్నమయ్య గ్రంథాలయ ప్రాంగణంలోని ధార్మిక విజ్ఞాన పరిషత్ హాలులో ప్రముఖ సాహితీవేత్తల సమక్షంలో ఆవిష్కరిస్తారని పుస్తక రచయిత కందిమళ్ల శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సభాధ్యక్షులుగా ప్రముఖ కథా రచయిత, కవి కాట్రగడ్డ దయానంద్ వ్యవహరిస్తారని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రంథ ఆవిష్కరణ చేస్తారని చెప్పారు. గౌరవ అతిథులుగా ప్రముఖ సాహిత్య వేత్తలు డాక్టర్ ఆరేటి కృష్ణకుమారి, డాక్టర్ రావి రంగారావు, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, శ్రీరామ కవచం సాగర్ పాల్గొంటారని, నగరంలోని కవులు, సాహిత్యాభిమానులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

విశాలాంధ్ర-పొన్నూరు : మండల పరిధిలోని గాయంవారిపాలెంలో గురువారం ఉదయం అగ్నిప్రమాదం జరిగింది. సమాచారం మేరకు గ్రామానికి చెందిన భీమిరెడ్డి సరోజినీ పూరిల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాద ఘటనలో సుమారు లక్షన్నర రూపాయల ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధితులు తెలిపారు. ప్రమాద సంఘటన తెలుసుకుని అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక వాహనం వచ్చే సమయానికే పూరిల్లు పూర్తిగా కాలిపోయి దగ్ధమైంది. ఈ సంఘటన జరిగిన సమయంలో సరోజినీ కరెంట్ బిల్లు చెల్లించడానికి బయటకు వెళ్ళింది. ఆమె ఇంటిలో లేనందున పెను ప్రమాదం తప్పింది.

నృసింహుని ఆస్థాన అలంకారోత్సవాలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 10వ తేదీ నుంచి 21 వరకు స్వామివారి ఆస్థాన అలంకారోత్సవాలు జరుగుతాయని దేవస్థానం కార్య నిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామ కోటిరెడ్డి తెలిపారు. 10వ తేదీన స్వామివారి మత్స్యవతారంతో ప్రారంభమై 21వ తేదీన కోదండ రాముడు అలంకారంతో ఆస్థాన అలంకారాలు ముగుస్తాయన్నారు. 11వ తేదీన వటపత్ర శాయి, 12న రుక్మిణిహరణం, 13న గోవర్ధనోద్ధరణ, 14న గజేంద్రమోక్షం, 15న పార్థసారథి, 16న శ్రీ రంగనాయకులు, 17న రుక్మిణి కళ్యాణము, 18న స్తంభోద్భవం, 19న కాళీయమర్ధనం, 20న పరమపదనాథుడు, 21న శ్రీరామ పట్టాభిషేకం (ఉదయం), కోదండ రాముడు అలంకారోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రతిరోజు రాత్రి 7 గంటలకు జరిగే అలంకారోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈవో విజ్ఞప్తి చేశారు.

సర్వే వివరాలు సక్రమంగా నమోదు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలలో భూముల రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లోని భూములు, యజమానుల వివరాలను వెబ్ ల్యాండ్ 2 రికార్డులో సక్రమంగా నమోదు చేయాలని రాష్ట్ర సర్వేసెటిల్మెంట్స్, ల్యాండ్ రికార్డ్సు కమిషనర్ సిద్ధార్ధ జైన్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం రాష్ట్ర సీసీఎల్ఏ కార్యాలయం నుంచి సిద్ధార్థ జైన్ భూముల రీ సర్వేపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలక్టరేట్ లోని వీసీ హాల్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ రామిరెడ్డి, సర్వే ఏడీ రూప్లా నాయక్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన ధూళిపాళ్ల

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణం పొలిమేర డొంక రోడ్డులో శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఆవరణంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం గురువారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధూళిపాళ్లను స్వాగతిస్తూ ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

హెల్త్ సెంటర్లు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలోని 16వ డివిజన్ ఏటుకూరు నందు 1.13 కోట్లతో, 3వ డివిజన్ ప్రగతి నగర్ వద్ద 1.05 కోట్లతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వై.యస్.ఆర్. అర్బన్ హెల్త్ సెంటర్లను ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, మహమ్మద్ ముస్తఫాలతో కలిసి మేయర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించి పేద మధ్య తరగతి ప్రజల ఆరోగ్య సంరక్షణకు ఎంతగానో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్లు వనమా బాల వజ్రబాబు, షేక్ సజీల, కార్పొరేటర్లు, అధికారులు, వైసీపీ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
Bank of Baroda
లక్ష్మీపురం బ్రాంచి
డి.నెం. 5-87-6, లక్ష్మీపురం మెయిన్ రోడ్డు, గుంటూరు. ఫోన్: 0863-2272003

(APPENDIX IV) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ విరజీ కాటన్ ట్రేడర్స్, రిజిస్టర్డ్ ఆఫీస్ : ఎ.ఎస్.ఎస్.నెం. 28609, కేరాఫ్ : శ్రీ శ్రీనివాస కాటన్ జిన్నింగ్ మిల్స్, 2వ లైన్, బీబి నగర్, కమ్మశేషయ్య గ్రౌండ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు - 522003. ప్రొప్రయిటర్ : శ్రీ చెవుల ప్రసాద్, డోర్ నెం. 4-5-79, 5వ లైన్, త్యాగరాజ రోడ్డు, కొరిటీపాడు, గుంటూరు - 522007. హామీదారు : శ్రీ మేడేపల్లి కిషోర్ చౌదరి, తండ్రి : కొండయ్య, డోర్ నెం. 6-16-47/48, అరండల్‌పేట, 16/3, సాయి బాబాగుడి దగ్గర, గుంటూరు - 522002 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,21,28,307/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఒక్క లక్ష ఇరవై ఎనిమిది వేల మూడు వందల ఏడు రూపాయలు మాత్రమే) + అప్లైడ్ చేయని వడ్డీ + ఇతర ఛార్జీలతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది. 20-12-2022న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత / తనఖాదారు / హామీదారు బకాయి సొమ్మును తిగిరి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకం దారు సదరు చట్టములోని సెక్షన్ 13 (4) కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 9 ప్రకారము తేది. 09-03-2023న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనత తీసుకోవడమైనదని ప్రత్యేకముగా ఋణగ్రహీత / తనఖాదారు / హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరువరాదని, ఎటువంటి లావాదేవీలైనా చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 1,21,28,307/- (అక్షరాల ఒక కోటి ఇరవై ఒక్క లక్ష ఇరవై ఎనిమిది వేల మూడు వందల ఏడు రూపాయలు మాత్రమే) + అప్లైడ్ చేయని వడ్డీ + ఇతర ఖర్చులు బ్యాంకు ఛార్జీలు బ్యాంక్ ఆఫ్ బరోడా, లక్ష్మీపురం బ్రాంచి, గుంటూరు వారి ఛార్జీలకు లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత / తనఖాదారు / హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత / తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించు కోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ -ఎ : గుంటూరు, టి.ఎస్.నెం. 183, బ్లాక్ నెం. 3, కొత్త మున్సిపల్ వార్డు నెం. 4, గుంటూరు పాత వార్డు నెం. 3, గుంటూరు సిటీ, అరండల్‌పేట, డోర్ నెం. 6-17-7 వద్ద 200 చ॥గు॥ల విస్తీర్ణంలోని ఆర్.సి.సి. డాబా. హద్దులు : తూర్పు : వల్లూరి సత్యయ్య గారి ఆస్తి - 48 అ॥, దక్షిణం : మేడేపల్లి నాగేంద్రమని గారి ఆస్తి - 37.60 అ॥, పడమర : మన్నంగి వెంకటపతి గారి ఆస్తి - 48 అ॥, ఉత్తరం : 37.60 అ॥ వెడల్పుగల అరండల్‌పేట 17వ లైన్ మున్సిపల్ రోడ్డు - 37.60 అ॥

తేది : 09-03-2023
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

నేటి ధర్నాను జయప్రదం చేయండి: సీపీఐ, సీపీఎం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్ర ప్రభుత్వ కక్ష్య సాధింపు వైఖరిని నిరసిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తలపెట్టిన ఉద్యమానికి మద్దతుగా సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదిన ఉదయం 10 గంటలకు గుంటూరు శంకర్‌విలాస్ సెంటర్‌లో చేపట్టనున్న ధర్నా కార్యక్రమంలో నగర ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, సీపీఎం నగర నాయకులు ముత్యాలరావు పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. వారికి రావాల్సిన రాయితీలు ఇవ్వకపోగా ప్రశ్నించిన వారిని ద్రోహులుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపని ప్రభుత్వం, సంఘాల మధ్య తగాదాలు పెట్టి పబ్బంగడుపుకోవడానికి ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. బోధనేతర పనులు, నాడు-నేడు పనుల పేరుతో ఈ ప్రభుత్వం ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాలింది ఇవ్వకపోగా వారి ఖాతాలలో ఉన్న సొమ్ము సైతం ప్రభుత్వం ఖాళీ చేసిందన్నారు. ఈ తరుణంలో ఆయా సంఘాలు ఉద్యమానికి సిద్ధమౌతుండటంతో కంటితుడుపుగా రాష్ట్ర ప్రభుత్వం రూ.3 వేల కోట్లు ఇస్తామని ప్రకటించిందన్నారు. అలా కాకుండా పూర్తి స్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేసే భవిష్యత్ ఉద్యమాలకు సైతం సీపీఐ, సీపీఎంలు మద్దతుగా నిలబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర నాయకులు నూతలపాటి చిన్న, సీపీఎం నగర నాయకులు నికల్సన్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

జనసేన ఆవిర్భావ గోడప్రతుల ఆవిష్కరణ

విశాలాంధ్ర-మంగళగిరి : జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మంగళగిరి ఇంచార్జ్ చల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ నెల 14వ తేదీ మచిలీపట్నంలో నిర్వహించనున్న జనసేన పార్టీ పదవ ఆవిర్భవ దినోత్సవం సంబంధించిన చలో మచిలీపట్నం గోడప్రతులను పార్టీ కార్యాలయంలో రాష్ట్ర చేనేత వికాస విభాగ చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జనసేన ఆవిర్భావ ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయని, ఈ సభలో జనసైనికులు భారీగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడమే జనసేన లక్ష్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో జన సైనికులు ఎలా సిద్ధం కావాలి ఈ సభ ద్వారా దిశా నిర్దేశం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతం మధు, కార్యదర్శి చెందిన వెంకట సాంబశివరావు, మంగళగిరి నియోజకవర్గ యువజన నాయకులు అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తెనాలి : ఆర్టీసీ బస్టాండ్‌లో గురువారం ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విరామ సమయంలో ఎపిజెఎసి అమరావతి రాష్ట్రకమిటి పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.రాజేష్‌ఖన్నా మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరిచాలని లేని పక్షంలో విస్తృతంగా సమ్మె, నిరసన కార్యాక్రమాలు నిర్వహించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రీజనల్ నాయకులు టి.ధనుంజయరెడ్డి, డిపో అధ్యక్ష, కార్యదర్శులు కె.బాబు, యం.మనోజ్ కుమార్, గ్యారేజి కార్యదర్శి వి.జోషిబాబు, సిహెచ్ రవికుమార్, ఎన్.ప్రసాద్, టి.యల్లయ్య, ఉద్యోగులు పాల్గొని నిరసన తెలిపారు.

మహిళలకు చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-తెనాలి : మహిళలకు న్యాయచట్టాలపై అవగాహన ఉండాలని జిల్లా న్యాసేవ రిసోర్స్ పర్సన్ ఎస్‌బి ఝాన్సీ చెప్పారు. అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర న్యాయసేవ అధికార సంస్థల ఆదేశానుసారం తెనాలి మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం అంగలకుదురు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఝాన్సీ మాట్లాడుతూ స్త్రీకి ప్రభుత్వం కల్పించిన వివిధ చట్టాలను వివరించారు. సీనియర్ న్యాయవాది కట్టి కాళిదాసు మాట్లాడుతూ వృద్ధులకు ఉన్న హక్కులు సీనియర్ సిటిజన్స్ యాక్ట్ ద్వారా ఎలా అమలు చేసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో షేక్ మహబూబ్ మండల న్యాయసేవ అధికార సంస్థ, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు, యానిమేటర్స్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకు మరిన్ని పథకాలు

విశాలాంధ్ర-తాడికొండ : ప్రజల వద్దకు మరిన్ని పథకాలు రానున్నాయని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. నిడుముక్కలో గురువారం గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ కాలనీలో గృహాలను సందర్శించారు. కాలనీ వాసుల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలు ఏ మేరకు అందుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఆరు లక్షలు ఉద్యోగాలు రానున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదాసు రత్నకుమారి, యేసురత్నం, ఎంపీటీసీ బోడపాటి సుశీల, వైసీపీ నాయకులు బండ్ల పున్నారావు, బాకీ వెంకటస్వామి, అత్తోట అక్కయ్య, తాళ్ల నాగరాజు, బి.వెంకటేశ్వర రెడ్డి, ముప్పాళ్ళ మనోహర్, సుధాకర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్లోబల్ ఐకాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు : గ్లోబల్ ఐకాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. స్థానిక గుంటూరు వారితోటలోని ఫౌండేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ తూర్పు నియోజకవర్గ నాయకురాలు నూరి ఫాతిమా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు దూసుకుపోతున్నారని అన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక, క్రీడా, సాంస్కృతిక, కళలు, అంతరిక్ష రంగాలలో తమ ప్రతిభను చాటుతున్నారని, వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్ అస్లాం, డాక్టర్ రాజ్యలక్ష్మి, కొత్తపేట రాజేష్, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పుల విజయమాధవి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, కేర్‌వెల్ హాస్పటల్ అధినేత డాక్టర్ షేక్ నాగూర్‌బాషా పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్‌బాషా తెలిపారు. స్థానిక గుంటూరువారితోట 7వలైనులోని కేర్‌వెల్ హాస్పటల్‌లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం జరుగుతోందన్నారు. నగర ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

యువ సంవాద్-ఇండియా నిర్వహణకు ఆహ్వానం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: యువ సంవాద్-ఇండియా 2047 నిర్వహణకు అర్హులైన కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్‌ను ఆహ్వానిస్తున్నట్లు గుంటూరు జిల్లా నెహ్రూ యువ కేంద్ర అధికారి కిరణ్మయి దేవిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 1 నుండి 31 మే, 2023 వరకు 75 సంవత్సరాల ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ అమృత్ కాల్ సందర్భముగా ప్రధాని ప్రకటించిన పంచప్రాన్‌లకు అనుగుణంగా దేశ భవిష్యత్తుపై సానుకూల చర్చను రూపొందించడానికి 'యువ సంవాద్-ఇండియా ఏ2047' కార్యక్రమాన్ని నిర్వహించనున్నదని, జిల్లాలోని అర్హులైన వివిధ కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ సహకారంతో నిర్వహించనున్నామని అన్నారు. కార్యక్రమ నిర్వహణ కోసం దరఖాస్తు చేసుకోవాలనుకునే కమ్యూనిటీ బేస్డ్ ఆర్గనైజేషన్స్ ఈ నెల 14 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె అన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా యువ అధికారి, నెహ్రూ యువ కేంద్ర ఉమ్మడి గుంటూరు జిల్లా ఫోన్ నెం.0863-2220398 లేదా 6303677849, 9490908517కు సంప్రదించాలన్నారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి: కలెక్టర్

విశాలాంధ్ర-ఫిరంగిపురం: సమాజంలో మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండల సమాఖ్య ఆధ్వ ర్యంలో మండల కేంద్రమైన ఫిరంగిపురం మెయిన్‌రోడ్ ప్రక్కన ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళా మార్ట్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమానికి డి.ఆర్.డి.ఎ. పి.డి. వై.హరిహరనాథ్ అధ్యక్షత వహించారు. ఈ సంద ర్భంగా మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రథమంగా ఫిరంగిపురం మండల సమాఖ్య ఆధ్వర్యంలో రు.50లక్షల ఖర్చుతో మెగా షాపింగ్ మాల్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళాభ్యున్నతి కోసం అందజేస్తున్న చేయూత, ఆసరా, చేదోడు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్వావలంబన సాధించి పేదరికాన్ని నిర్మూలించుకోవాలని కోరారు. 11మంది యానిమేటర్ల కమిటీతో ఆన్‌లైన్ షాపింగ్ ఏర్పాటుకు కృషి చేసిన మండల ఏపిఎం సుజాతను అభినందించారు. డోర్ డెలివరీ సదుపాయంతో తాను కూడ నిత్యావసర సరుకులు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ చేయూత మార్ట్‌ను రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు అందరు కృషి చేయాలన్నారు. గౌరవ అతిథి తాడికొండ ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలే అభివృద్ధిలో ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో అభివృద్ధిలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా కుటుంబాలతో స్థిరపడాలని ఆకాక్షించారు. అనంతరం సీఎం చిత్ర పటానికి చేయూత మార్ట్ షాపు కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి షహెలా నర్గీస్, జడ్పిటిసి. దాసరి కత్తిరేణమ్మ, వైస్ ఎంపిపి. గుమ్మడి చంద్రం, సర్పంచ్ మేడా బాబు, ఎంపిటిసి సాలె సంధ్యారాణి, తహశీల్దార్ పద్మనాభం, ఎంపీడివో దాసరి అనురాధ, వైకాపా నాయకులు,డ్వాక్రా యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల అభివృద్ధితోనే ఉన్నత ఉద్యోగావకాశాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యవసరమని తద్వారానే అత్యధిక ప్యాకేజీలతో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ స్పష్టం చేశారు. వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో గురువారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ సక్సెస్ మీట్‌లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేస్‌మెంట్స్ సాధించటమని గర్వకారణమని కొనియాడారు. యూనివర్సిటీతో నాకు మంచి అనుబంధం ఉందని, 43 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులు ఇక్కడ చదివి దేశ విదేశాల్లో స్థిరపడ్డారని ఆయన ప్రశంసించారు. కేఎల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. యూనివర్సిటీ ఛాన్సలర్ కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ గత 4 దశాబ్దాలుగా కేఎల్ విద్యా సంస్థ సాధించిన ప్రగతిని వివరించారు. కేఎల్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్, నైపుణ్యాల అభివృద్ధి డీన్ డాక్టర్ శ్రీనాథ్, ప్లేస్‌మెంట్స్ విభాగం డీన్ డాక్టర్ ప్రసాద్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సత్తెనపల్లిలోనే అంబటికి రాజకీయ సమాధి

విశాలాంధ్ర-గుంటూరు : వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన క్షణం నుంచి రాష్ట్ర ప్రజల జీవితాలు తిరోగమనంలో పయనిస్తున్నాయని, ఈ రాష్ట్రానికి పట్టిన అతిపెద్ద శని జగన్ రెడ్డేనని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. కాపులకు పట్టిన శని పవన్ కళ్యాణ్ అంటూ మంత్రి అంబటి చేసిన వ్యాఖ్యలపై గురువారం ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అవినీతి కేసుల మాఫీ కోసం రాష్ట్ర భవిష్యత్‌ను ఢిల్లీలో వేలం వేస్తున్నదెవరో రాష్ట్రంలో ఏ చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారన్నారు. ఇన్నాళ్లు తమ రాజకీయ స్వార్థం కోసం అన్ని పార్టీలు కాపుల్ని బానిసలుగా చూస్తూ వచ్చాయన్నారు. పవన్ కళ్యాణ్ రాకతో కాపులకు, అణగారిన వర్గాలకు మహర్దశ రానుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం దిశగా వెళ్తున్న పవన్ కళ్యాణ్‌పై అంబటి రాంబాబు విషం కక్కటం దుర్మార్గమన్నారు. రేపల్లె ప్రజలను మోసం చేసి సత్తెనపల్లిలో మకాం వేసిన అంబటికి స్థానికుల చేతిలో రాజకీయ సంహారం తప్పదని హెచ్చరించారు. విజ్ఞులైన ప్రజలు రాష్ట్రంలో రాజ్యాధికార మార్పు కోరుకుంటున్నారని, అందుకే పవన్ వెంట నడిచేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధమయ్యారని హరి అన్నారు.

కష్టపడ్డ ప్రతీ ఒక్కరిని అధిష్టానం గుర్తిస్తుంది

విశాలాంధ్ర-పొన్నూరు : జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూడో విడత క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గం నుంచి దాదాపు 4000 సభ్యత్వాలు చేసి ప్రజలను పార్టీలో భాగస్వాములు చేసిన క్రియా శీలక వలంటీర్లకు ధన్యవాదాలు అని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సన్మానం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14న మచిలీపట్నంలో నిర్వహించే పార్టీ ఆవిర్భావ సభకు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, మేకల రామయ్య యాదవ్, పొన్నూరు టౌన్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా, పొన్నూరు మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, చేబ్రోలు మండల అధ్యక్షుడు చందు శ్రీరాములు, పెదకాకాని మండల అధ్యక్షుడు వీరెల్ల వెంకటేశ్వరరావు, ఇతర నాయకులు, క్రియా వలంటరీలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

మహిళా హక్కుల కోసం సమర శంఖం పూరించాలి

విశాలాంధ్ర-తెనాలి : మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, అయినప్పటికి ఇంకా సమాజ వ్యవస్థ మారలేదని, మహిళలు భవిష్యత్తులో సమరశంఖం పూరించాలని వక్తలు చెప్పారు. తెనాలి, గాంధీనగర్, కవిరాజపార్కులో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి. సభకు ఎం.ఎల్.గోవిందమ్మ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధి యస్.శోభాదేవి సందేశమిస్తూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడంతోపాటు మరింత చైతన్యవంతులు కావాలి. తద్వారా సంఘటిత ఉద్యమాల ద్వారా సమాజం నుంచి తగు రక్షణ కల్పించబడుతుంది. ఇంట్లో, వీధిలోనూ మహిళలను బాధితురాలిగా చూస్తున్నారు. మహిళలకు అనేక చట్టాలు వున్నప్పటికీ అవేమీ అమలుకు నోచుకోలేదు. మహిళలకు ఎక్కడా భద్రతలేదు. "మాతృదేవోభవ" అంటూ మహిళలను మహోన్నతంగా గౌరవించాలంటారు. అది ఆచరణలో శూన్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యస్.రామచంద్రయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, పి.అంబరీసుడు, కె.బెన్హర్‌బాబు, తెనాలి ఏరియా కార్యదర్శి డి.వి.సుబ్బారావు, యం.శ్రీధర్, విజయలక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు సుజావుగా జరిగేలా కృషి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా అధికారులందరూ సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కలక్టరేట్ లోని శంకరం హాల్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్ల నిర్వహణపై కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, బోర్డు అఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజినల్ ఇన్స్పెక్షన్ ఆఫీసర్, (ఆర్ ఐ ఓ) జి. సునీతాతో కలసి చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సూపరింటెండెంట్లు, సిట్టింగ్ అండ్ ఫ్లైయింగ్ స్క్వాడ్స్, కస్టోడియన్స్, తహశీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 15వ తేది నుండి ఏప్రిల్ 4వ తేది వరకు జరిగే ఇంటర్మీడియట్ థీయిరి పరీక్షలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలో 134 పరీక్షా కేంద్రాల్లో 98,682 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లాలో 73 పరీక్షా కేంద్రాలలో 58,602 మంది, పల్నాడు జిల్లాలో 44 కేంద్రాల్లో 30,530 మంది, బాపట్ల జిల్లాలో 17 కేంద్రాల్లో 9,550 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఐదు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ , ఐదు సిట్టింగ్ స్క్వాడ్స్ టీములను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని, పరీక్షలకు హాజరగు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి అర్ధ గంట ముందు హాజరవ్వాలని తెలిపారు. తొమ్మిది గంటలకు మెయిన్ గేట్ మూసివేస్తారన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కే. చంద్ర శేఖర రావు, డిప్యూటీ కలెక్టర్ లలిత, డిఇఓ. శైలజ, డివిఇఓ. పద్మ, డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ సభ్యులు టి. శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంబాలు మార్చాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరంలో రోడ్ల విస్తరణ చేస్తున్న ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేయడానికి డిమాండ్ చెల్లించిన ప్రాంతాల్లో వెంటనే షిఫ్ట్ చేయాలని సిపిడిసిఎల్ అధికారులను నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. గురువారం కమిషనర్ నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులలో ఇతర శాఖల సమన్వయం, నాడు-నేడు పనులు, హౌసింగ్, త్రాగునీటి సరఫరా తదితర అంశాలపై నగరపాలక సంస్థ ఇంజినీరింగ్, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విస్తరణ పనులు జరిగిన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాల షిఫ్టింగ్‌కు డిమాండ్ చెల్లించినా పెద్ద పలకలూరు, కుగ్లర్ హాస్పిటల్ రోడ్, నందివెలుగు రోడ్ తదితర ప్రాంతాల్లో స్తంభాలు షిఫ్ట్ చేయలేదని, రానున్న వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని సిపిడిసిఎల్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో ఎస్.ఈ. భాస్కర్, సి.ఎం.ఓ.హెచ్. డాక్టర్ విజయలక్ష్మీ, ఎం.హెచ్.ఓ. డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ.లు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి, కోటేశ్వరరావు, ఏపిసిపిడిసిఎల్ ఈ.ఈ. శ్రీనివాసబాబు, ఏడిహెచ్ రామారావు, నగరపాలక సంస్థ, సిపిడిసిఎల్ డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

మూత్రపిండాల వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర-తాడేపల్లి : అంతర్జాతీయ మూత్రపిండాల దినోత్సవం సందర్భంగా గురువారం తాడేపల్లి మణిపాల్ హాస్పటల్లో మూత్రపిండాల సంబంధిత వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ఏవీఎస్ఎస్ఎన్ శ్రీధర్ (కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్) మాట్లాడుతూ ఇప్పటి వరకూ మణిపాల్ హాస్పిటల్‌లో 64 మూత్రపిండ మార్పిడి శస్త్ర చికిత్సలను చేశారని, వీటిలో 46 జీవించి ఉన్న దాతలు నుంచి సేకరించినవి కాగా 18 మరణించిన దాతలు నుంచి సేకరించినవి ఇవన్నీ కూడా 98 శాతం విజయవంతమయ్యాయని అన్నారు. మూత్ర పిండాల ఆరోగ్యం బాగుంటే శరీర ఆరోగ్యమూ బాగుంటుందని అన్నారు. కన్సల్టెంట్ యూరాలజిస్ట్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ రవిశంకర్ గంజి మాట్లాడుతూ అవయవ మార్పిడిచేయించుకున్న రోగులకు శస్త్రచికిత్స అనంతర సంరక్షణను కేటీఆర్ఆర్ అని పిలువబడే ప్రత్యేక యూనిట్లో అందిస్తారని అన్నారు. పూర్తి స్థాయిలో ఇన్ఫెక్షన్ నియంత్రణ పద్ధతులు అనుసరిం చడంతో పాటుగా ప్రామాణిక మార్గదర్శకాలను అనుసరిస్తూ సుశిక్షితులైన నర్సులు, 24 గంటలూ నెఫ్రాలజీస్టులు సంరక్షణ అందిస్తారని అన్నారు. డాక్టర్ సుధాకర్ కంటిపూడి(హాస్పిటల్ డైరెక్టర్) మాట్లాడుతూ అంతర్జాతీయ మూత్ర పిండాల దినోత్సవ సందర్భంగా మూత్రపిండాల సంరక్షణ కార్యక్రమంలో భాగం కావడం పట్ల చాలా సంతోషంగా ఉన్నామని అన్నారు. ఇప్పటివరకు మణిపాల్ హాస్పిటల్ సుమారు 30 వేలకు పైగా డయాలసిస్లు చేసిందని తెలిపారు.

సీపీఐ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-పొన్నూరు : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక సీపీఐ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి నాయకురాలు చెరుకుమిల్లి నిర్మల మాట్లాడుతూ సమాజం ఎంత అభివృద్ధి చెందినప్పటికీ... మహిళలు అన్ని రంగాలలో పురోభివృద్ధి సాధించినప్పటికీ మహిళలపై అత్యాచారాలు, వేధింపులు తగ్గలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ కళాశాలల్లో ర్యాగింగ్ భూతం వెంటాడుతూనే ఉందని ర్యాగింగ్ భూతానికి బలి అయినటువంటి విద్యార్థినులను ఈ మధ్యకాలంలో తరచుగా చూస్తూనే ఉన్నామన్నారు. గత ఆగస్టు 15వ తేదీన కాలేజీలో చదువుతున్న విద్యార్థినిపై నడిరోడ్డుపై కత్తితో దాడి చేసి 12 పోట్లు వరకు పొడిచిన సంఘటన చూసామన్నారు. ఇప్పటికీ మహిళలపై దాడులను ప్రభుత్వం అరికట్టలేకపోతుందని, మహిళలకు సాధికారత, సమాన హక్కులు ఇచ్చామని చెప్పేటువంటి ఈ ప్రభుత్వాలు పార్లమెంట్లో 33 శాతం మహిళ రిజర్వేషన్ బిల్లుని అనేక రాజకీయ పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ స్థితి మారాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జాతీయ కార్యదర్శి గని మాట్లాడుతూ స్త్రీలను సతీసహగమనం వైపుకు తీసుకెళ్లేటువంటి ప్రసంగాలు బీజేపీ నేతలు చేయడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. మహాత్మా గాంధీని చంపిన గాడ్సేకు ఒక ప్రక్క పూలమాలలు వేస్తూ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తూ బీజేపీ కపటనాటక మాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరేటి రామారావు, దేవరకొండ శీను, కామేశ్వరరావు తదితరులు చైతన్య గీతాలు ఆలపించారు. అనంతరం ఇటీవల టైలరింగ్ అసోసియేషన్‌నకు నూతనంగా అధ్యక్షురాలుగా ఎన్నికైన బందారు ఉమామహేశ్వరిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కారుమూరి స్వప్న, సుధా, బేగం, లక్ష్మి, రమణ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

చదువు, ఆటలు రెండు కళ్లుగా భావించాలి

విశాలాంధ్ర-ఈపూరు : విద్యార్థులు చదువుతూ ఆటల్లో పాల్గొనాలని, చదువు, ఆటలు రెండు కళ్లుగా భావించినప్పుడే ఆ విద్యార్థి అన్ని రంగాల్లో రాణించగలుగుతారని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో ఎంపీఈడి ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న దాచేపల్లి అయ్యప్ప ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ఆధ్వర్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన అంతర్ కళాశాల సాఫ్ట్‌బాల్ పోటీలలో పాల్గొని ప్రతిభ కనపరిచి ఏప్రిల్ నెలలో చండీగఢ్లో జరిగే ఆలిండియా అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు గురువారం తెలిపారు. ఆటలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. ఆటలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగి ఉన్నత శిఖరాలకు ఎదిగిన వాళ్ళు ఎంతోమంది ఉన్నారన్నారు. ఈ సందర్భంగా దాచేపల్లి అయ్యప్పను కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు వై.సురేష్, ఆర్.బలరాం నాయక్, ఎం.సురేష్, ఎం.దాసు తదితరులు అభినందించారు.

హక్కులు, చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : మహిళలకు హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని బార్ అసోసియేషన్ ట్రెజరర్ రమణ రెడ్డి అన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సును స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినుకొండ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిలర్ కర్నాటి చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 4నుంచి 11వరకు జాతీయ మహిళా దినోత్సవం జరుపుతున్నామని తెలిపారు. రాజ్యాంగబద్ధమైన చట్టాల ద్వారా మహిలు సంపూర్ణ రక్షణ, న్యాయాన్ని పొందవచ్చుని, అలాగే రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం మహిళలందరికీ సమాన హక్కు ఇవ్వడం జరిగిందని, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షించవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యామవాది రామాంజి రెడ్డి, కోర్టు, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్థంబాన్ని ఢీకొట్టిన ఇసుక లారీ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రంలో నూతనంగా నిర్మితమవుతున్న కమ్యూనిటీ వైద్యశాలకి తరలిస్తున్న ఇసుక లారీ, పాటిబండ్ల రోడ్ మూల టర్నింగ్‌లో కరెంటు స్తంభాన్ని ఢీకొట్టడంతో వైర్లు తెగి కరెంటుకు అంతరాయం కలిగింది. ఓవర్ లోడుతో వస్తున్న ఇసుక లారీ రోడ్డు ఇరుకుగా ఉండడంతో చుట్టూ ఇనుప స్క్రాప్ అడ్డం ఉండటంతో స్తంభాన్ని ఢీకొట్టిందని స్థానికులు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న కరెంటు ఏఈ రామకృష్ణ సిబ్బంది, ట్రాన్స్‌ఫార్మర్ ఆపి మరమ్మతులు చేపట్టారు. రోడ్డు విస్తీర్ణం తక్కువగా ఉండడం, స్క్రాప్ చుట్టుపక్కల వేయడంతో వాహనాలు తిరిగేందుకు ఇబ్బందిగా ఉందని డ్రైవర్ తెలిపారు.

బాలికలకు కరాటేపై అవగాహన

విశాలాంధ్ర-యడ్లపాడు : ఆరు ఏడు తరగతి బాలికలకు స్వీయ రక్షణ కోసం కరాటే విద్యపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండలంలోని చెంఘీస్ ఖాన్ పేట గ్రామంలో గల ఎంపీ యూపీ పాఠశాలలో కరాటే మాస్టర్ రాంబాబు ఆధ్వర్యంలో కరాటేపై ప్రాథమిక అంశాలను బోధించారు. 15 రోజులు పాటు జరుగునున్న ఈ శిక్షణా కార్యక్రమాన్ని బాలికలు వినియోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ గౌస్ కోరారు.

మహా మృత్యుంజయ యాగం

విశాలాంధ్ర-వినుకొండ: పెరిగిపోతున్న అనారోగ్య సమస్యల వల్ల సర్వలోక కళ్యాణం చేయుటకు శాంతి ఆశ్రమం ట్రస్టు ఆధ్వర్యంలో పూజ్య శ్రీ హిమాలయాల గురూజీ 72 గంటల పాటు అహో రాత్రి మహా మృత్యుంజయ యాగం చేయనున్నారు. గురువారం హిమాలయ గురూజీ మాట్లాడుతూ ఇటీవలే కాలంలో తెలుగు రాష్ట్రాలలో పెద్దవారే కాకుండా చిన్న పిల్లల సైతం గుండె జబ్బులతో చాలా మంది కాలంచేస్తున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని హిమాలయ గురూజీ వారి సద్గురుల ఆదేశాల మరేకు ఈ యాగం చేయనున్నారు. వినుకొండ మండలం, విట్టంరాజుపల్లి, సాయి బృధవనం వద్ద ఈనెల 11 ఉదయం 6 గం నుండి పూజ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి. తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని గురూజీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల. పుల్లారావు, మోహన్ రావు, సుధాకర్, ప్రవీణ, ఎల్ఐసి. వాసు, ఏరువా నాగ ముని కొండారెడ్డి, దొడ్డ శ్రీనివాసరెడ్డి, కందుల లక్ష్మీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గురజాల : జాతీయ మహిళా కమీషన్ సౌజన్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి.వెంకటేశ్వర్లు సూచనల మేరకు అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు సందర్భంగా గురజాల కోర్టు ఆవరణలో డ్వాక్రా మహిళలకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఏ.మంజులత, న్యాయవాది షేక్ జానీ బాషా పాల్గొని మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా పీఎంఓ కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ కుల గణన చేపట్టాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : కేంద్రం ప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలని భారతీయ బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సంపతి వెంకట్ యాదవ్ అన్నారు. బహుజనులకు సామాజిక న్యాయం కోసం భారతీయ బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సంపతి వెంకట్ యాదవ్ చేపట్టిన బహుజన రాజ్య పాదయాత్ర గురువారం మండల కేంద్రమైన రొంపిచర్లకు చేరుకుంది. స్థానిక చెరువుకట్ట సెంటర్‌కు చేరుకున్న వెంకట్ యాదవ్ పాదయాత్రకు బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ తదితర బహుజనుల సామాజిక న్యాయం కోసం పాదయాత్ర చేస్తున్నానని అన్నారు. గత నెల 26న మాచర్ల నుంచి పాదయాత్ర కార్యక్రమం ప్రారంభించానని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, మండల నాయకులు ముక్కడాల వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి గురువులు, జమ్ములమడుగు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు ఆపాలి

రాష్ట్ర ప్రభుత్వంపై వామపక్షాల ధ్వజం

విశాలాంధ్ర-నరసరావుపేట : సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని, గురువుకి అత్యంత విలువ గౌరవం ఉన్న నేపథ్యంలో అదే శాఖలో పనిచేసే ఒక ఉన్నతాధికారి ఉపాధ్యాయులను దూషించడం చులకనగా మాట్లాడటం సిగ్గుచేటని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్, సీపీఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. సీపీఐ-సీపీఎం రాష్ట్ర పిలుపు మేరకు వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల కక్ష సాధింపు విధానాలకు నిరసనగా పల్నాడు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటప్పయ్య తీరును నిరసిస్తూ ఆర్డీవో కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు సీపీఎస్ రద్దు చేస్తానని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఉద్యోగుల సమస్యలన్నిటిని ఒక్క వారంలో పరిష్కారం చేస్తానని చెప్పిన హామీలను నెరవేర్చమని అడిగిన ఉద్యోగ వర్గాలపై కక్ష సాధింపు విధానాలకు పూనుకుంటున్నారని సమాజంలోని ప్రజలను ఉన్నతవంతులుగా తీర్చిదిద్ది దేశానికి ఉపయోగపడే గురువులకు అత్యంత గౌరవం ఇవ్వవలసిన ప్రభుత్వ పెద్దలు దుర్మార్గంగా ప్రభుత్వ ఉన్నత అధికారులతో కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. పల్నాడు జిల్లా డీఈఓ వ్యవహారం జిల్లా పరిషత్ సమావేశంలో కూడా చర్చకు వచ్చిందన్నారు. డీఈఓ వెంకటప్పయ్య లాంటి కొంత మంది వ్యక్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తుందని దీనికి నిదర్శనమే క్రింది స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధించడం అంటూ విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పోట్లాడటమే కాదు కాళ్లు పట్టుకోవడం కూడా నేర్చుకోవాలని మంత్రి బొత్స సత్యనారాయణ అనడం సిగ్గుచేటని నేడు అదే మంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం తరఫున పోటీ చేస్తున్న వారిని గెలిపించాలని ఉద్యోగ ఉపాధ్యాయులపై ఒత్తిడి చేస్తు, వారిని బెదిరిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వ ఎన్జీవోస్ పోరుబాటకు పిలుపునిచ్చారని ఆ పోరాటాలకు వామపక్షాలు సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఉద్యోగుల పట్ల ప్రేమ చిత్తశుద్ధి ఉంటే వాగ్దానాలు అమలు జరిపిన తర్వాతనే కల్పలతా రెడ్డి ఉద్యోగుల ఓట్లు అడగాలన్నారు. జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన టీచర్లు మేధావులు చట్టసభలలో అడుగుపెడితే ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు చేస్తారని గ్రహించలేని ప్రభుత్వానికి సమస్యలపై అన్యాయాలపై ప్రశ్నిస్తారనే భయం పట్టుకుందన్నారు. తీరు మార్చుకోకపోతే వామపక్షాలు ఆధ్వర్యంలో బుద్ధి చెబుతామన్నారు. వైసీపీ చెప్పే మాటలకు చేసే పనులకు పొంతనలేదని మండిపడ్డారు. అధికారం చేపట్టిన వారంలోగా సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి 4 ఏళ్లు గడుస్తున్నా సీపీఎస్ రద్దుపై మాట్లాడడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ అధికారులు కాదని అధినేతలన్నారు. జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 9నుంచి దశలవారిగా జరగనున్న ఉద్యమ కార్యచరణకు వామపక్షాల మద్దతు ఉంటుందన్నారు. అనంతరం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్‌కి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వినుకొండ ఏరియా కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్ సుభాని, రైతు సంఘ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సత్తెనపల్లి ఏరియా కార్యదర్శి ఇర్మియా, సీపీఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, సీపీఎం నాయకులు డి.శివకుమారి, మస్తాన్ రెడ్డి, కామినేని రామారావు, షేక్ సుభాని, ఫాతిమా, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఛౌటుపల్లి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు పేలూరి రామారావు, సీపీఐ వినుకొండ ఏరియా కార్యవర్గ సభ్యులు పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, సోడాల సాంబయ్య, కొప్పరపు మలికార్జునరావు, ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి గుండాల హర్ష, అంజి రెడ్డి, అచ్యుత రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకావసరాల పిల్లలకు ఉచిత వైద్య సేవలు అందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: జిల్లాలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు ప్రభుత్వ సహాయంతో పాటు వైద్య ఆరోగ్య శాఖ, ఇతర శాఖల అధికారులు, దాతల సహకారంతో వారికి అవసరమైన వైద్య పరికరాలు, ఇతర వ్యాయామ పద్ధతులను ఉపయోగించి సమసమాజంలో అంతా కలిసిపోయి జీవించేలా చర్యలు తీసుకోవాలని పల్నాడు కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. నరసరావుపేటలోని మహాత్మ గాంధి మున్సిపల్ బాలుర హైస్కూల్ ఆవరణలో గురువారం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సమగ్రశిక్ష శాఖలోని సహిత విద్యా విభాగం సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష నిధుల ద్వారా సహిత విద్యా విభాగానికి విడుదల చేసిన రూ.2.90 లక్షలను ప్రాధాన్యత క్రమంలో వైద్య నిర్ధారణ, పరికరాల పంపిణీ కోసం ఒక్కో మండలానికి రూ.10 వేల రూపాయలు కేటాయించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆ నిధులతో జిల్లా వ్యాప్తంగా 380 మంది పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం పరికరాల పంపిణీ, వైద్య సేవలకు ఆ నిధులను వినియోగించాలని ఇప్పటికే ఆ శాఖ అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లలో ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ఇబ్బందులు పడకూడదన్నారు. పిల్లలకు అవసరమైన అన్ని వైద్య సేవలను సక్రమంగా నిర్వహించి, మేలు జరిగేలా చూడాలని ఆదేశించారు. అనంతరం పిల్లకు సంబంధించిన వైద్య శిభిరంలో గైనకాలజిస్టు, ఆదియాల జిస్ట్, ఆప్తమాల్జిస్ట్, ఆర్థోపెడిక్ విభాగాల వైద్యులచే చేపట్టిన మెడికల్ క్యాంప్‌ను కలెక్టర్ ప్రారంభించారు. వైద్య సేవలు పొందిన పిల్లలకు వైద్యశాఖ సూచనల మేరకు అవసరమైన వైద్య పరికరాలు పంపిణీ, వైద్య సహాయం అందిస్తారన్నారను. అనంతరం వైద్య సేవల విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నరసరావు పేట మండల విద్యా శాఖ అధికారిణి కే.జ్యోతి కిరణ్, నరసరావు పేట పట్టణ ఏరియా ఆసుపత్రి ఆర్.ఎం.ఓ కే.ఎస్. దయానిధి, సమగ్ర శిక్ష ఎ.ఎం.ఓ పి. శ్రీనివాసరావు, ఎ.ఎల్.ఎస్.ఓ కే. శ్రీనివాసరావు, బాలుర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

‘చలో రాజ్‌భవన్’ విజయవంతం చేయండి: పీసీసీ

విశాలాంధ్ర-మాచర్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 13న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో రాజభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కోరారు. గురువారం పట్టణంలోని ఎల్ఐసీ కార్యాలయం ముందు వందలాది మంది కార్యకర్తలతో జరిగిన నిరసన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రుద్రరాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, ఎంతోమంది జీవనోపాధికి నిలయంగా మారిన ప్రభుత్వ రంగ ఎల్ఐసీ, రైల్వే, విశాఖ ఉక్కు, కృష్ణపట్నం, గంగవరం, బ్యాంకింగ్ సంస్థల వంటి వాటిని కార్పోరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలకు కట్టబెట్టడం దుర్మార్గమన్నారు. బీజేపీ 9 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆర్థికంగా వెనుకబడి పోయాయన్నారు. త్వరలో దేశానికి ఆర్థిక ప్రమాదం పొంచిఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సుభిక్షంగా లేరని, అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి కరువై ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రం కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందించలేని స్థితిలో ఉందని అలాంటి రాష్ట్రానికి లక్షల కోట్లు పరిశ్రమలు పెట్టేందుకు కంపెనీలు ఎలా వస్తాయని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఎన్నో ప్రాజెక్టులు, పరిశ్రమలు నెలకొల్పి రైతాంగం, కార్మికులు, యువతను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. దేశంలో సుభిక్షమైన పాలన రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అలెగ్జాండర్, సేవాదళ్ ఎలమందా రెడ్డి, రాధాకృష్ణ, చంద్రపాల్, నాగేశ్వరరావు, వేముల శ్రీనివాసరావు, మాచర్ల నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ వై.రామచంద్రారెడ్డి, సత్యనారాయణ, తూము శ్రీను, వెంకటేశ్వలు, బీసీ సెల్ నాగరాజు, షేక్ బాబు, షకీర్ అలీ, ప్రతాప్ బాబు, కోటేశ్వరరావు, ఆదిరెడ్డి, నారాయణ రెడ్డి, పుల్లారెడ్డి, గౌరీ ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

పెండిగ్ కేసుల దర్యాప్తు పూర్తి చేయండి: ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో 2023 జనవరి నెలకు సంబంధించి గురువారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ పోక్సో కేసుల విచారణను వేగవంతం చేసి, నిందితులకు శిక్షలు పడేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యక్తులు ముఖ్యంగా మైనర్ల అదృశ్యమైన కేసులను తీవ్రంగా పరిగణించి, అటువంటి ఘటనలు సంభవించినప్పుడు సాధ్యమైన తక్కువ సమయంలో వారిని కనుగొనడానికి కృషి చేయాలని, ఏదైనా కేసుల్లో జువైనల్స్(మైనర్ల)ను విచారించ వలసివస్తే వారిని పోలీస్ స్టేషన్ బయట మాత్రమే విచారించాలని అన్నారు. మహిళలను రాత్రి సమయాలలో పోలీస్ స్టేషన్లకు పిలిపించరాదని, ఒకవేళ వారిని విచారించవలసి వస్తే తప్పనిసరిగా విచారణ సమయంలో మహిళా ఎస్సై లేదా కానిస్టేబుల్ ఉండాలన్నారు. 41 ఏ నోటీసులు జారీ చేసేటప్పుడు పోలీస్ అధికా రులు తప్పనిసరిగా సుప్రీంకోర్టు వారి ఉత్తర్వుల పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సిడి ఫైల్స్‌లో సక్రమంగా పొందుపరచుకోవాలని సూచించారు. జిల్లా అదనపు ఎస్పీలు జి.బిందు మాధవ్ (అడ్మిన్), నరసరావుపేట, సత్తెనపల్లి, గురజాల డిఎస్పీలు విజయ భాస్కర రావు, ఆదినారాయణ, జయరాం ప్రసాద్, దిశా డిఎస్పీ రవిచంద్రలు, ఎస్సి, ఎస్టీ సెల్ డిఎస్పీ షాఫ్రుద్దీన్ , ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరించాలి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : యేసుక్రీస్తు చూపిన సత్యమార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని గుంటూరు పీఠాధిపతులు డాక్టర్ చిన్నాబత్తిని భాగ్యయ్య అన్నారు. గురువారం సాగరమాత మహోత్సవాలు ముగింపు సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి దైవ సందేశాన్ని అందజేశారు. ప్రతిఒక్కరూ పరిపూర్ణ హృదయంతో, సంపూర్ణ విశ్వాసముతో, యదార్థముగా దేవుని ప్రార్థించాలన్నారు. క్రీస్తును విశ్వసించి అంగీకరిస్తే దేవుని రక్షణ కలుగుతుందన్నారు. మానవాళికి ఆదర్శంగా జీవించిన మేరిమాతను మనము మార్గదర్శిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సాగరమాత ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్, వివిధ జిల్లాల క్రైస్తవ గురువులు, కన్యస్త్రీలు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. గుంటూరు పీఠాధిపతులు డాక్టర్ చిన్నాబత్తిని భాగ్యయ్యను స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి భాజాభజంత్రీయులు, కోలాటం, నృత్యాలు, బాణాసంచాలతో గుర్రపు వాహనంతో సాగరమాత ఆలయంకు తీసుకువచ్చారు. అనంతరం ఆయన ప్రధానగేటుకు ఇరువైపుల ఏర్పాటు చేసిన నిత్య సహాయమాత, వేళంగిమాతల విగ్రహాలను ప్రారంభోత్సవం చేశారు.

ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ జిలాని భాష అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో నూరు శాతం ఇంటి పన్నులు వసూళ్ళు చేయాలని సూచించారు. గ్రామాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు చేపట్టాలని, అలాగే గ్రామాలలో ఎక్కడైనా వీధిలైట్లు పాడైతే వెంటనే అక్కడ కొత్త వీధిలైట్లు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గర్భిణీలకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : నియోజవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గురువారం మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ బెల్లంకొండ రామ్‌గోపాల్ రావు మాట్లాడుతూ ప్రవాస భారతీయుడు మాగులూరి భాను ప్రకాష్ గత మూడు సంవత్సరాల నుంచి పెదకూరపాడు నియోజకవర్గంలోని సత్తెనపల్లి నియోజకవర్గంలో పేద ప్రజలకు అన్ని వర్గాల ప్రజలకు రైతులకు ఆర్థికంగా ఎలాంటి స్వార్థం లేకుండా మాగులూరి ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారని గోపాలరావు అన్నారు. ముఖ్యంగా వలస కూలీలకు భోజనాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు మాగులూరి కృష్ణారావు, కుంచనపల్లి కరుణ్ కుమార్, ఉమ్మంనేని సుబ్బారావు మాస్టారు, కొండవీటి ప్రసాద్, కిరణ్, 75 తాళ్లూరు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య నిపుణులు వెంగళ్ రెడ్డి, సూపర్‌వైజర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వాసవి ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: శ్రీ వాసవి అన్నదాన సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెల 9వ తేదీన జరుగు ఉచిత అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ నెల అన్నదాన కార్యక్రమం గురువారం పట్టణంలోని శ్రీ రంగనాయక స్వామివారి దేవస్థానం మెయిన్ బజార్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి వాసవి క్లబ్ గవర్నర్ విజయలక్ష్మి, భాగవతుల రవికుమార్ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని శ్రీ వాసవి అన్నదాన సేవా సంస్థ వారు మంచి కార్యక్రమాన్ని చేపట్టారని ఇందులో అందరినీ భాగస్వామ్యం చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు అందరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ప్రతి నెల 9 వ తేదీన పట్టణంలోని మంచి రద్దీ ప్రదేశాలలో ఒక్కొనెల ఒక్కో చోట అన్నదానం జరుగుతుంది అని తెలియజేసారు. అధ్యక్షుడు పెండేల సురేష్ బాబు, వ్యవస్థాపక చైర్మన్ గజవల్లి నాగ పవన్ కుమార్ మాట్లాడుతూ దాతలు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చిలంకూరి వెంకట కోటేశ్వరరావు సెక్రెటరీ మండవ వెంకట కిరణ్ కుమార్, ట్రెజరర్ భవనాసి సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు పేరూరి కృష్ణ, దేసు లక్ష్మీనారాయణ, నాగయ్య గుప్తా, చందలూరి రవి, ఆలపాటి మోహనరావు, పచ్చి పులుసు రామాంజనేయులు, బెల్లంకొండ ప్రసాద్, గర్రె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సేవలు అందిస్తాం: ఈఓ

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని అడిగోప్పుల శివారు నిదానంపాడు అగ్రహారంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ(జాతర) సందర్భంగా అమ్మవారిని దర్శించుకునే భక్తులకు మెరుగైన సదుపాయాలు, సేవలు అందిస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు అన్నారు. ఈ నెల 12వ తేదీన జరిగే తిరునాళ్ళను పురస్కరించుకుని గురువారం ఆలయ ముఖమండపంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుపుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఆర్‌టీసీ, ప్రైవేట్ వాహనాలు ఎక్కడక్కడ పార్కింగ్ చేయాలో కూడా గుర్తించామని తెలిపారు. మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులకు విజ్ఞప్తి చేశామని, ప్రధానంగా ట్రాఫిక్ జామ్, పార్కింగ్, పారిశుద్ధ్యం, త్రాగునీరు తదితర అంశాల మీద ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి భక్తులకు ప్రథమ చికిత్స సేవలు అందిస్తామని అడిగొప్పుల, ఓబులేశునిపల్లె కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ షేక్ మస్తాన్ బి, ఎ.సుబోధ్ అన్నారు. రోడ్డు ప్రక్కన బస్సులకు పార్కింగ్ కేటాయించాలని మాచర్ల, పిడుగురాళ్ల ఆర్టీసీ సూపర్‌వైజర్లు లాలునాయక్, కె.లచ్చయ్య ఆలయ అధికారులను కోరారు. ఆదివారం ఉదయం అమ్మవారి అలంకరణ అనంతరం దర్శనార్థం భక్తులకు అనుమతి ఇస్తామని, భక్తులు ప్రశాంత వాతావరణంలో దైవ దర్శనం చేసుకునేందుకు అన్నీ చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వివిధ శాఖల మండల స్థాయి అధికారులు మాట్లాడుతూ తమతమ శాఖల పరిధిలో భక్తులకు కల్పించాల్సిన సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ వెలుగొండారెడ్డి, కరెంట్ ఏఈ రాంబాబు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ రాజు, వీఆర్వోలు గంగమ్మ, జానీభాష, కోటేశ్వరరావు, పంచాయతీ సెక్రటర్సీ హాఫీజుద్దీన్, వెంకటేష్, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్‌ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యేకు లేదు: జీవీ

విశలాంధ్ర-వినుకొండ: మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబును. ఆయన తనయుడు లోకేష్ బాబును. విమర్శించే స్థాయి ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడుకు లేదని. మాజీ ఎమ్మెల్యే పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవి మాట్లాడారు. ఈ గుండా ప్రభుత్వం వచ్చినాక రాష్ట్ర అభివృద్ధి 20 ఏళ్ల వెనక్కి పోయిందన్నారు. రాష్ట్రంలో పరిస్థితి చూసి పరిశ్రమలన్నీ పారిపోయాయన్నారు. విశాఖలో జరిగిన సమ్మిట్ కార్యక్రమం అంతా ఒక మాయగా ఉందన్నారు. టీడిపి హయాంలో వేలాది మందికి ప్రభుత్వ. ప్రైవేటు ఉద్యోగాలు దక్కాయని నేడు ఉద్యోగాలు ఏమి లేదని అన్నారు. ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు తన స్వార్థ ప్రయోజనాల కోసం పట్టణం చుట్టూ తన భూములు ధరలు పెరిగేందుకు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి ప్రేమ చూపిస్తూ పేదలను విస్మరిస్తున్నాడని విమర్శించారు. అలాగే ఎన్నికల ముందు వినుకొండ జర్నలిస్టులకు పట్టణం నడిబొడ్డులోని ఎన్ఎస్పి స్థలంలో ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తామని చెప్పిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు. నేడు మాట మార్చి పట్టణానికి దూరంగా ఉన్న పలుకురాల గుట్టను వివాదాస్పదంలో ఉన్న భూమిని అంటగట్టి వారిని ఇబ్బందుల పాలు చేస్తున్నాడని జీవి విమర్శించారు జర్నలిస్టులకు పట్టణంలోని ఎన్ఎస్పి స్థలంలోనే ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని జీవి అన్నారు.

ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-రొంపిచర్ల: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు జరుగుతున్న ప్రీ పబ్లిక్ పరీక్షలను పరిశీలించారు. పరీక్షల సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాటించవలసిన నియమాలు గురించి వివరించారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయకుండా ఇష్టంగా వ్రాయాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో మండలంలో జరుగుతున్న రీ సర్వే పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.అంకారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్, మండల సర్వేయర్ జి.భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విఆర్ఓలు, సర్వే సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో రెవెన్యూ సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-శావల్యాపురం : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇస్తానంటటువంటి డీఏ, ఫిట్‌మెంట్లను వెంటనే అమలు చేయాలని స్థానిక తహశీల్థార్ కార్యాలయం వద్ద రెవిన్యూ సిబ్బంది నల్లబ్యాడ్జిలు ధరించి గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ కార్యాలయ సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పేరుసోముల నాసరయ్య, సీనియర్ అసిస్టెంట్ బాబు, జూనియర్ అసిస్టెంట్ బద్రి, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

వర్మీ తొట్టిలోకి వదిలిన వానపాములు

విశాలాంధ్ర-దుర్గి : పల్నాడు జిల్లా, దుర్గి మండలం అడిగొప్పల పంచాయతీ కార్యదర్శి ఆర్ఎండి హాఫీజుద్దీన్ గ్రామంలో పారిశుద్ధ్య నివారణ చర్యలతో పాటు సేంద్రియ ఎరువు తయారికీ సిద్ధం చేశారు. దీనిలో భాగంగా గురువారం వర్మీ ఎరువు తయారు చేసేందుకు గ్రామంలోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంలో ఉన్న తొట్టిలోకి వానపాములను వదిలారు. ఇటీవల జిల్లా, మండల స్థాయి అధికారులు ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రంను తనిఖీ చేసి అక్కడ తయారు అవుతున్న వర్మీ కంఫోస్ట్‌ను పరిశీలించి కార్యదర్శిని అభినందించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో హరిత రాయబారులు ఉన్నారు.

వైభవంగా శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి తిరునాళ్ళ

విశాలాంధ్ర-శావల్యాపురం : మండలంలోని పోట్లూరు శివారు అద్దంకి బ్రాంచ్ కెనాల్ వద్ద వేంచేయున్న గోపయ్య సమేత శ్రీలక్ష్మి తిరుపతమ్మ తిరునాళ్లను గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గోనుగుంట్ల వెంకట్రావు ఆధ్వర్యంలో ఆలయ పూజారి గోనుగుంట్ల శ్రీను వాణీలు శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మి తిరుపతమ్మ తల్లి అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయాన్నే భక్తులు అమ్మవారికి పొంగళ్లు చేసి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం శావల్యాపురం, కృష్ణాపురం, పోట్లూరు గ్రామాల నుంచి భక్తులు కుంకుమ బండ్లను మేళతాళాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించారు. భక్తులు భారీగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

పోషకాహారంపై గర్భిణులకు అవగాహన

విశాలాంధ్ర - నకరికల్లు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం జరిగింది. జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ , ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రోగ్రాం జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి.చంద్రశేఖర్ సందర్శించారు. ఆయన గర్భిణీలకు పోషకాహారం గురించి, రక్తహీనత గురించి తెలియజేశారు. రక్తహీనత ఉన్న వారికి రక్త పరీక్ష చేయించి అవసరమైన వారికి ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్ ఇస్తామన్నారు. అలాగే ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ వి.శ్రీనునాయక్, డాక్టర్ బి.నాగమణి, సిహెచ్ఓ కె.మల్లయ్య, సూపర్‌వైజర్స్, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

బాలల హక్కుల రక్షణకు కృషి

విశాలాంధ్ర-రేపల్లె : బాలల హక్కుల రక్షణకై చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ కృషి చేస్తుందని ప్రోగ్రాం మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని నల్లూరు పాలెం, చోడాయి పాలెం గ్రామాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంపిక చేసిన గ్రామాలలోని బాలలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి ఆయా గ్రామాలలో వారికి కావలసిన సదుపాయాలను, అవసరాలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు తమ సంస్థ కృషి చేస్తుందన్నారు. చిన్న వయస్సు నుండే పిల్లలు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండే విధంగా వారికి శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి ఉండాలి

విశాలాంధ్ర-రేపల్లె : యువత క్రీడలపట్ల ఆసక్తిని కలిగి ఉండాలని రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ అన్నారు. పట్టణంలోని ఉప్పూడి రోడ్డులో గురువారం నూతనంగా ప్రారంభించిన చాంపియన్ స్పోర్ట్స్ కార్నర్‌ను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో క్రీడా వస్తువులను విక్రయించే కార్నర్‌ను ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు ఉత్సాహం, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.

తులసీ'స్ గ్రీన్ మార్టు ప్రారంభం

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరులో నూతనంగా ఏర్పాటు చేసిన తులసీ'స్ గ్రీన్ మార్టు సూపర్ మార్కె ట్‌ను గురువారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఏలూరికి గ్రీన్ మార్టు యజమాని తులసి శ్రీనివాసరావు ఘనస్వాగతం పలికారు.

పాఠశాలకు ప్రింటర్, క్రీడా దుస్తులు అందజేత

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొప్పెరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎన్నారై సతీష్,రేష్మ దంపతులు రూ. 30 వేల విలువ గల ప్రింటరును బహుకరించారు. గురువారం సతీష్ తండ్రి శేషగిరిరావు చేతుల మీదుగా పాఠశాలలోని విద్యార్థులకు రూ. 10 వేలతో క్రీడా దుస్తులను,ఇటీవల సతీష్ ఆన్లైన్లో విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ. 10 వేల బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో పోటీతత్వం అలవర్చుకోవాలని అప్పుడే అత్యుత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, విష్ణు ప్రసాద్, హరిబాబు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ దమ్ము అంజయ్య, అరుణ్ కుమారి, హనుమంతరావు తదితరులున్నారు.

ఇంటింటికీ మరుగుదొడ్డి కల్పనే ధ్యేయం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని గన్నవరం గ్రామంలో మరుగుదొడ్డి సౌకర్యం లేదు అనే మాట వినపడకూడదు అనే ఉద్దేశంతో ఇంటింటికి మరుగుదొడ్ల కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉపసర్పంచ్ చెరుకూరి వేణు తెలిపారు. గ్రామంలో మరుగుదొడ్లు లేని ఇళ్లకు చిలకలూరిపేట అసిస్ట్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో మరుగుదొడ్ల నిర్మాణం కొరకు ఆ సంస్థ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా గ్రామంలో కలిసి సర్వే చేసి మొత్తం 78 మరుగుదొడ్లు అవసరమని నిర్ధారించారన్నారు. త్వరలో వీటి నిర్మాణం చేపడ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గుండె పోటుతో చిరువ్యాపారి మృతి

విశాలాంధ్ర - చీరాల : స్టేషన్ రోడ్డులో గురువారం ఉదయం సమోసలు అమ్ముకునే వ్యకి గుండె పోటుతో చనిపోయాడు. అందిన సమాచారం మేరకు జాండ్రపేటకు చెందిన పాదర్తి శివ అనే అతను రోజూ చీరాల వచ్చి సమోసాలు అమ్ముకుని జీవనం సాగిస్తుంటాడు. రోజులానే గురువారం కూడా సమోసాలు తీసుకుని వచ్చి అమ్ముకుంటూ స్టేషన్ రోడ్డులోని ఆకృతి షాపింగ్ మాల్ వద్దకు వచ్చేసరికి తీవ్ర గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది అక్కడకు చేరుకుని వెంటనే సీపీఆర్ చేసి సపర్యలు అందించిన ఫలితం లేకపోయింది. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ మాట్లాడుతూ మాకు సమాచారం అందిన వెంటనే ఇక్కడకు వచ్చి సీపీఆర్ చేసినప్పటికీ పల్స్ అందలేదని మేము ఇక్కడకు వచ్చేసరికి అతనికి ఊపిరి లేదని, మేము ఎంత కష్టపడ్డ అతను చనిపోయినట్లు తెలిపారు.

పాఠశాలలో వసతుల పరిశీలన



విశాలాంధ్ర - యద్దనపూడి : స్థానిక హెచ్‌సి పాఠశా లలో జరుగుతున్న కార్యక్రమాలను, వసతులను ప్రత్యేక అధికారి నాగేశ్వర రావు పరిశీలించారు. విద్యార్థుల ఆంగ్ల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగు నీటిని పరిశీలించారు. మరుగుదొడ్ల, పరిశుభ్రతను పరిశీలించి శుభ్రపరిచే ఆయాకు తగు సూచనలు చేశారు. ప్రతి రోజూ 3 సార్లు మరుగుదొడ్లు శుభ్రం చేయాలన్నారు. మధ్యాహ్న భోజన సరుకుల నాణ్యతను గుడ్లు చిక్కీలు, బియ్యం పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు రావి శ్రీనివాసరావు, ఉపాధ్యాయురాలు ఆదిలక్ష్మి, అనిశ్రీ, మహిళా పోలీస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి గృహప్రవేశాలు జరగాలి

విశాలాంధ్ర - జె. పంగులూరు : ఈ నెల 21వ తేదీ నాటికి జగనన్న కాలనీలో గృహప్రవేశాలు జరిగేలాగా చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఏ. పిడి. బి.అర్జున్‌రావు తెలిపారు. పంగులూరులో మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో హౌసింగ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింటెల్ లెవెల్, రూఫ్ లెవెల్, రూఫ్ క్యాస్ట్ లెవెల్లో ఉన్న 75 గృహాలను ఉగాది నాటికి పూర్తి చేయించి, గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సచివాలయ, వెలుగు సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణమూర్తి, తహశీల్దార్ ఐ. పద్మావతి, ఏ పి ఎం. జ్యోతి ప్రసాద్, సి సి దాసు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు హుండీ కానుకల లెక్కింపు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లింగోద్భవ స్వామి, శ్రీ చెన్నకేశవ స్వామి వార్ల దేవస్థానాల్లో గల హుండీలలో భక్తులు సమర్పించిన కానుకులను శుక్రవారం భక్తులు సమక్షంలో లెక్కిస్తారని దేవస్థానం ఈఓ జీ.నరసింహమూర్తి గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించడానికి సర్వంసిద్ధం చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.విజయకృష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌ని స్పందన సమావేశ మందిరంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని చెప్పారు. ఓటు వేయడానికి వెళ్లే ఓటర్లు తమ గుర్తింపు కార్డులు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలన్నారు. చిత్తూరు-నెల్లూరు-ప్రకాశం గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి 22 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారన్నారు. జిల్లాలోని 13 మండలాలలో 26,390 మంది గ్రాడ్యుయేట్ ఓటర్ల కోసం 27 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఎనిమిది మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా బాపట్లలో 1,789 మంది ఓటర్లు ఉన్నారని, వీరికోసం 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థుల ప్రచారం 12వ తేదీ సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందన్నారు. ఇప్పటికే 90 శాతం ఓటర్లకు స్లిప్పులు అందజేశామన్నారు. ఎన్నికలు సమర్థంగా నిర్వహించడానికి 400 మంది ఉద్యోగులను బందోబస్తు కోసం 666 మంది పోలీస్ సిబ్బందిని నియమించామన్నారు. ఈ నెల 12వ తేదీన ఎన్నికల సామగ్రి పంపిణీ చేస్తామన్నారు. ఎన్నికల సరళిని నిరంతరం పరిశీలించడానికి పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాలను మైక్రో అబ్జర్వర్లు పరిశీలిస్తారని చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద సి.సి. కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. బాపట్ల పరిధిలో రెండు తీవ్ర సమస్యాత్మక, ఏడు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఆ కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. దివ్యాంగుల కోసం వీల్ చైర్స్ ఏర్పాటు చేశామన్నారు. ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరపడానికి పటిష్ట పోలీస్ భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తీవ్ర సమస్య, సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక పోలీస్ బలగాలను నియమిస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో ఫ్లయింగ్ స్క్వాడ్ నియమించామన్నారు. 13 స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది పనిచేస్తున్నట్లు వివరించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు నెలకొల్పడానికి రౌడీషీటర్లను బైండోవర్ చేస్తామన్నారు. ఇప్పటికే 231 మందిని బైండోవర్ చేశామన్నారు. లైసెన్స్ పొందిన ఆయుధాలను స్వాధీనం చేసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేష్ పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

విశాలాంధ్ర - బాపట్ల : శాసనమండలి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.విజ యకృష్ణన్ తెలిపారు. గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో గురువారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి రాజకీయ పార్టీలు వ్యవహరించాలన్నారు. బి.ఎల్.ఓ.ల ద్వారానే ఓటర్ల స్లిప్పులను ఓటర్లకు అందజేస్తున్నామన్నారు. శాసనమండలి ఎన్నికలలో బ్యాలెట్ పత్రాల ద్వారానే ఓట్లు వేయాల్సి ఉన్నందున ఓటర్లకు అవగాహన కల్పించాలని వివరించారు. రాజకీయ పార్టీల ఏజెంట్లను ధృవీకరించిన తరువాత మాత్రమే ఎన్నికల బూత్‌లోకి గుర్తింపు కార్డులతో అనుమతిస్తారన్నారు. దీనికోసం ముందస్తుగా ఏజెంట్ల ఫొటోలు, ధృవీకరణ పత్రాలను ఎన్నికల అధికారులకు ఇవ్వాల్సి ఉందన్నారు. పోలింగ్ బూత్‌కి సెల్ ఫోన్లు అనుమతించేది లేదన్నారు. జిల్లాలోని 13 మండలాల్లో శాసనమండలి ఎన్నికలు జరుగుతాయన్నారు. 13వ తేదీన ఉదయం ఎనిమిది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రాథమిక సౌకర్యాలు కల్పించామని వివరించారు. రాజకీయ పార్టీల నాయకులు వేసిన పలు ప్రశ్నలు, సందేహాలను ఆమె నివృత్తి చేశారు. చీరాల నియోజకవర్గంలో బోగస్ ఓట్లు తొలగించాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్యలు కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. కె.లక్ష్మీశివజ్యోతి, చీరాల ఆర్.డి.ఓ. పి.సరోజిని, గ్రాడ్యుయేట్ ఎమ్.ఎల్.సి. స్వతంత్ర అభ్యర్థిగా ఎస్.శామ్యేల్ మోజస్, టి.డి.పి. నాయకులు ఏ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షం: కోన

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఏపీ శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని చందోలు గ్రామం శివారు నడిముల్లపాలెంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి నూటికి నూరు శాతం నెరవేర్చరని చెప్పారు. నవరత్నాలు లోని సంక్షేమ పథకాలు దేశంలోను అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తు రాష్ట్రంలో సూపరిపాలన అందిస్తు ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. కులం, మతం పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తు ఎక్కడా అవినీతికి తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోనే నగదు జమ చేస్తూ పారదర్శకంగా నవరత్నాలను సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి చేరువ చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ షేక్ బాజీ, వైస్ ఎంపీపీ రామరాజు, రాష్ట్ర రహదారుల డైరెక్టర్ అహ్మద్ హుస్సేన్, జడ్పీటిసి సురేఖ విజయ్, సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి మునీర్, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, మండల వైఎస్సార్సీపీ నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్ అరుణకుమారి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అధికారులు తదితర నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పంచాయతీ కార్మికుడు మృతి

విశాలాంధ్ర - జె. పంగులూరు : పంగులూరు గ్రామ పంచాయతీ కార్మికుడు గుంతోటి ఆదినారాయణ (36) గుండెపోటుతో బుధవారం రాత్రి మరణించాడు. ఆదినారాయణ గత ఐదు సంవత్సరాలుగా పంగులూరు గ్రామ పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం రాత్రి పంచాయతీ విధుల్లో భాగంగా రోడ్లు శుభ్రం చేస్తుండగా ఒకసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయాడు. అతన్ని అద్దంకి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. మరణించిన ఆదినారాయణకు భార్య ఈశ్వరమ్మ, ఒక కుమార్తె చైతన్య లక్ష్మీ(6) ఉన్నారు. అంత్యక్రియలకు ప్రభుత్వం తరుపున రూ. 10 వేలు అందచేశారు. ఆదినారాయణ పార్థవదేహాన్ని వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య నివాళులు అర్పించి,ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం, పంచాయతీ సెక్రటరీ సునీత, వైసిపి నాయకులు గుడిపూడి రామారావు, సిపిఎం నాయకులు రాయిణి వినోద్ బాబు, తలపనేని రామారావు సందర్శించి నివాళులర్పించారు.

మొదటి ప్రాధాన్యత ఓటు దయాకర్ రెడ్డికి వేయాలి

విశాలాంధ్ర - బల్లికురవ : తూర్పు రాయలసీమ ప్రకాశం నెల్లూరు చిత్తూరు పట్టభద్రుల అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు రావిపాటి కాశీదేవి కోరారు.గురువారం మండల పరిధిలోని వైదన,కొప్పెరపాడు,ఎస్ఎల్ గుడిపాడు, సూరేపల్లి, చెన్నుపల్లి గ్రామాలలో పట్టుభద్రుల ఓటర్లను కలిసి దయాకర్ రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బల్లికుర మండల అధ్యక్షుడు చిన్న కోటిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రావులపల్లి జగన్నాథ శాస్త్రి జిల్లా కార్యదర్శి మంచల లక్ష్మి సుబ్రహ్మణ్యం, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - రేపల్లె : గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు పట్టణ సిఐ విజయచంద్ర చెప్పారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ఇసుకపల్లికి చెందిన దుగ్గి బాబురావు వద్ద గంజాయి ఉందన్న సమాచారం మేరకు దాడి చేసి పట్టుబడటంతో అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుండి 520 గ్రాముల బరువు గల గంజాయిని సీజ్ చేసి కోర్టులో హాజరు పరచగా ముద్దాయికి 15 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు. గంజాయి అమ్మినా, కలిగి ఉన్న వారిని ఉపేక్షించేదిలేదని, అలంటి వారిపై గట్టి నిఘా ఉన్నదని తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేసేవారి వివరములు తన సెల్ నంబర్ 9440796169 కు ఫోన్ చేసి తెలియజేయని వివరాలు గోప్యంగా ఉంచుతామని సూచించారు.

పట్టణంలో పడకేసిన పారిశుధ్యం

పొంగిపొర్లుతున్న మురుగునీరు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలో పలు డ్రైన్లు పూడికతో నిండి బయటికి పొంగి పోవడంతో రోడ్లన్నీ దుర్గంధం వెద జల్లుతున్నాయి. పట్టణంలోని 34 వార్డులలో శానిటేషన్ విధానం పూర్తిస్థాయిలో పనిచేయకపోవడంతో పలు వార్డులు చెత్తతో స్వాగతం పలకటం ఆనవాయితీగా మారిపోయాయి. జిల్లా ప్రధాన రహదారిగా ఉన్నటువంటి జిబిసి రోడ్డు నాలుగు లైన్ల రోడ్లు మరమ్మత్తులు జరుగుతున్న ందున కొన్ని ప్రాంతాల్లో మురుగునీరు ప్రవాహం రోడ్లపై చేరి దుర్గంధాన్ని వెదజల్లుతుంటే, మరి కొన్ని ప్రాంతాలలో నెలల తరబడి డ్రైనలలో పూడిక తీయక పోవడం వలన దుర్గంధం వెదజల్లుతుందని పలు వార్డులలో ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా 32 వ వార్డు కొత్తపేట రోడ్డు నిర్మాణం కొరకు ఇసుక మెట్టలు కాలువలను పూడ్చే విధంగా ఉండడంతో వాహనదారులకు, ప్రాంత వాసులకు తీవ్ర ఇబ్బందులు కలగజేస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు తెలియజేస్తున్నారు. పట్టణంలో శానిటేషన్‌కు సంబంధించి దోమల మందు కానీ, ఆయిల్ బాయిల్ కానీ, బ్లీచింగ్ చల్లడం కానీ, కుక్కలను, కోతులను నియంత్రించడంలో విఫలము కావడంతో పలువురు వాటి ప్రభావంతో రోగాలపలై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మున్సిపల్ అధికారులు గ్రహించి చర్యలు చేపట్టాల్సిందిగా క్షేత్రస్థాయిలో ప్రజలు కోరుతున్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయండి

విశాలాంధ్ర - బల్లికురవ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలోని గృహ నిర్మాణాలు ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని తహసీల్దార్ సీతారత్నం అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొప్పెరపాడు గ్రామంలోని జగనన్న కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న గృహాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణాలు పూర్తికాని పలువురు లబ్ధిదారులతో ఆమె మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఉగాది నాటికి గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేసి ఉగాది పర్వదినం రోజు గృహప్రవేశాలు చేసేందుకు ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు.జగనన్న కాలనీలలో ప్రభుత్వం సకల సౌకర్యాలు అందజేసి,మోడల్ కాలనీలుగా తీర్చిదిద్దుతుంది అన్నారు.బిల్లులు రావని అపోహని వీడి ప్రతి ఒక్కరు ఇంటి పనులు వేగవంతం చేయాలని సూచించారు.అనంతరం సచివాలయాన్ని సందర్శించి పలు రికార్డులు పరిశీలించారు. అధికారులు నిత్య ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాలలో పారిశుధ్య పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచి బందారు వెంకాయమ్మ గురవయ్య పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ వీఆర్వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలి

బాపట్ల డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు

విశాలాంధ్ర - బాపట్ల : డ్రగ్స్‌కు దూరంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్ విద్యార్థుల సొంతమవుతుందని బాపట్ల డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు తెలిపారు. విద్యాసంస్థల్లో వేళ్లూనుకుపోతున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా ప్రారంభించబడిన "సంకల్పం" కార్యక్రమంలో భాగంగా గురువారం బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాను గంజాయి, మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చి దిద్దే చర్యలలో భాగంగా బాపట్ల, ప్రకాశం జిల్లాల ఎస్పీలు సంయుక్తంగా "సంకల్పం-డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం" అనే నూతన అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. విద్యాసంస్థలలో వేళ్లూనుకుపోతున్న మాదకద్రవ్యాల నిర్మూలినే లక్ష్యంగా కాలేజీ విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పలితాలు, చట్ట పరమైన చర్యలు, శిక్షలు, డ్రగ్స్ వ్యసనం నుంచి ఎలా బయటపడాలనే అంశాల పట్ల అవగాహన కల్పించి మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యమన్నారు. ఎక్కడైనా, ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉన్న విక్రయిస్తున్న లేదా సేవిస్తున్నారన్న సమాచారం తెలిసిన యెడల వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు, యస్.ఇ.బి టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తమ వంతు పాత్ర పోషించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రూరల్ సీఐ జి.వేణుగోపాల్‌రెడ్డి, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

మహిళా కానిస్టేబుల్‌పై దాడి

విశాలాంధ్ర - వేటపాలెం : మండలంలోని కుందేరు వద్ద ముస్లిం పెళ్లి వేడుకలలో ఘర్షణను అదుపు చేసేందుకు వెళ్లిన పోలీసు సిబ్బందిపై దాడి జరిగింది. పెళ్లి వేడుకలలో ఘర్షణ జరుగుతుందన్న సమాచారం మేరకు పోలీసు సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఘర్షణను నివారించే ప్రయత్నంలో విధి నిర్వహణలో ఉన్న మహిళా కానిస్టేబుల్ సునీతపై దాడి చేశారు. గాయాలైన మహిళ కానిస్టేబుల్ సునీత వేటపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు నమోదు చేసుకున్న ఎస్సై జి.సురేష్ విచారణ చేపట్టారు. గాయాలైన సునీతను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

దళితులను చైతన్యం చేయాలి

- బత్తుల శ్యామ్యూల్

విశాలాంధ్ర - చీరాల : అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు రాయితీలు పొందాలంటే దళితులను చైతన్యపరచాలని దళిత హక్కుల పోరాట సమితి గౌరవ అధ్యక్షులు బత్తుల శామ్యూల్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక అంబేద్కర్ భవన్లో దుడ్డు జోసెఫ్ అధ్యక్షతన డిహెచ్‌పిఎస్ మొదటి సమావేశం నిర్వహించారు. ఈ నూతన కమిటీకికన్వీనర్‌గా దుడ్డు జోసెఫ్, కోకన్వీనర్‌గా బోనిగల బోస్, మరో కో కన్వీనర్ గా చిరుమల ప్రకాష్,కమిటీ సభ్యులుగా తేళ్ల ఎలీషా,పిల్లి వినోద్,కోలా క్రాంతిబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సభ్యులకు డిహెచ్ పిఎస్ డైరీలు, కండువాలు కప్పి హెడక్ కమిటీని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జెల్డి భాగ్యశ్రీధర్, చీరాల సీపీఐ కార్యదర్శి చిరుమల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించిన సీపీఐ.. స్పందించిన అధికారులు..

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలో డ్రైనేజ్ నిర్మాణంలో బాగంగా పగలగొట్టిన రోడ్డు వ్యర్థాలను తొలిగించకుండా రోడ్డుపైనే వదిలేశారు. ఈ నేపథ్యంలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకుడు జేబీ శ్రీధర్ బుధవారం పర్యటించి రోడ్డుపై నిలిపిన కంకర వల్ల ప్రజలు, వాహనదారులు, పాదచారాలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎంతోకాలంగా పగలగొట్టిన రోడ్డు ముక్కలు రోడ్డుపైనే ఉంచటంపై అధికారుల తీరును ఘాటుగా ప్రశ్నించారు. దీంతో గురువారం అధికారులు యుద్ధప్రాతిపదికన జేసీబీతో లారీలో తొలగించారు. ఎంతోకాలంగా రోడ్డుపైనే ఉంటున్నా అధికారులు పట్టించుకోలేదని సీపీఐ పోరాట ఫలితంగా తొలగించారని పట్టణ ప్రజలు హర్షించారు. ప్రజా క్షేమం కోసం సీపీఐ ఎల్లప్పుడూ పోరాటాలు చేస్తుందని కార్మిక, కర్షక, కూలీల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు.

బోగస్ ఓట్లు తొలగించాలని సీపీఐ వినతి

విశాలాంధ్ర - బాపట్ల : చీరాల నియోజకవర్గంలో బోగస్ ఓట్లు తొలగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కలెక్టర్ విజయకృష్ణన్‌ను కోరారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణపై కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం కలెక్టర్ విజయకృష్ణన్ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గంలో బోగస్ ఓట్లు అధికంగా ఉన్నాయని పరిశీలించి తొలగించాలని సింగరకొండ కోరారు. చీరాల నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై లిఖితపూర్వంగా సింగరకొండ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

నవధాన్యాల సాగుతో భూమి సారవంతం

విశాలాంధ్ర - వేటపాలెం : నవధాన్యాల సాగుతో భూమి సారవంతంగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాద్ అన్నారు. మండలంలోని అక్కాయపాలెంలో గురువారం రైతులు ప్రధాన పంటకి ముందు పి.ఎం.డి.ఎస్. గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగామండల కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ రైతులు రసాయనిక వ్యవసాయం తగ్గించి ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. రైతులకు విత్తన గుళికలు తయారు చేసుకోవడం గురించి ఎల్.సి.ఆర్.పి లు సురేఖ, శ్రీలక్ష్మి లు డెమో ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ. ఏ.స్వాతి, పి. భారతి, ఎన్.జి.ఓ.కార్యదర్శి ఎస్.చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బి ఫారం అందుకున్న పోతుల సునీత

విశాలాంధ్ర - చీరాల : ఎమ్మెల్యేల కోటాలో శాసనమండలికి వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేస్తున్న ఏడుగురు అభ్యర్థులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం బి ఫారంలు తన కార్యాలయంలో అందజేశారు. ముందుగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసి ఏడుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్పీ

విశాలాంధ్ర - బల్లికురవ : ఈనెల 13వ తేదీన జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను డి.ఎస్.పి ఏ శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. పోలింగ్ ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరుగుతుందన్నారు. తాగి అల్లర్లు సృష్టించిన ఓటర్లను ప్రలోబాలకు గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈయన వెంట సీఐ ఫిరోజ్,ఎస్సై వేమన ఉన్నారు.

30 నుంచి రాష్ట్రస్థాయి సాంఘిక నాటికల పోటీలు

విశాలాంధ్ర-రేపల్లె : యార్లగడ్డ వెంకట సుబ్బారావు కళాపరిషత్ ఆధ్వర్యంలో పట్టణంలో రాష్ట్రస్థాయి సాంఘీక నాటికల పోటీలు నిర్వహించనున్నట్లు బాల భక్తబృందం కమిటీ సభ్యులు గడ్డం సత్యన్నారాయణ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పాత స్టేట్‌బ్యాంకు రోడ్డులో గత 57 సంవత్సరాలుగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నాట్లు చెప్పారు. మార్చి 30వ తేదీ నుండి మూడు రోజులు పాటు కొనసాగే శ్రీరామ నవమి వేడుకల్లో రాష్ట్రస్థాయి సాంఘీక నాటికల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎంపిక చేసిన సందేశాత్మక నాటికలను సెలక్టు చేసి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే ఔత్సాహిక కళాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గెలుపొందిన నాటికలకు ప్రధమ, ద్వితీయ, బహుమతులు, ప్రత్యేక బహుమతులు ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9490643821 నంబర్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యాక్రమంలో కమిటీ సభ్యులు యార్లద్ద రాంబాబు, రామకృష్ణ, సాంబశివరావు, ల్యాబ్ సాయి, అగస్యశాస్త్రి, కృష్ణా మాస్టార్, డాక్టర్ మేకా కోటేశ్వరరావు, గురుప్రసాద్ అహమ్మద్, రత్తయ్య, బ్యాంకు శ్రీమ్మన్నారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి నాటిక పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర - మార్టూరు : ఈనెల 14, 15,16 తేదీల్లో శ్రీకారం రోటరీ కళాపరిషత్ ఆధ్వర్యంలో నాటిక పోటీలు ప్రారంభిస్తున్నట్లు పరిషత్ అధ్యక్షులు డాక్టర్ కందిమల్ల సాంబశివరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ మార్టూరు పరిసర వినోదంతో పాటు మంచి సందేశాన్ని ఈ నాటికల ద్వారా అందించాలనే ఉద్దేశ్యంతో గత 13 సంవత్సరాలుగా రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి నాటిక సమాజాల వారు పాల్గొంటారన్నారు.